



మహమూద్ కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత పరామర్శ


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ





సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 05 జనవరి 2026 పేజీలు : 14


## జరపల మంగ్యకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ...

కోదాడ రూరల్. జనవరి 4( ప్రజా జ్యోతి )

కోదాడ మండలంలోని కూచిపూడి తండా కు



చెందిన జరపల మంగ్యా ఆదివారం అనారోగ్యంతో మృతిచెందగా,కోదాడ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బొల్లం మల్లయ్య యాదవ్, వారి ఇంటి వద్ద పార్థివదేహం పై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, మరి యు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నందికొండ ఓటర్ల జాబితా

# ముసాయిదా పరిశీలన

**అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి**

**షెడ్యూల్ ప్రకారం తుది జాబితా సిద్ధం చేయాలి**

**ఓటర్ల జాబితాలో తప్పులకు తావుండొద్దు**

**నందికొండలో అధికారులకు దిశానిర్దేశం చేసిన అడిషనల్ కలెక్టర్ అశోక్ రెడ్డి**



నాగార్జునసాగర్ జనవరి 4 ప్రజా జ్యోతి

నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియను అత్యంత పారదర్శకగా,నిబంధనల ప్రకారం చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మున్సి పాలిటీ ప్రత్యేక అధికారి వై అశోక్ రెడ్డి,అధికారులను ఆదేశించారు, ఆదివారం ఆయన నందికొండ మున్సిపాలిటీని సందర్శించి ,ఓటర్ల జాబితా డ్రాఫ్ట్,ఓటర్ జాబితా,తయారీపై సమీక్ష నిర్వహించారు,ఎ ాగార్జునసాగర్ నందికొండ మునిసిపాలిటీ నందు కమిషనర్ వేణు, ఆరుగురు వార్డు ఆఫీసర్లు,కార్యాలయ సిబ్బందితో మున్సిపల్ ఎలక్షన్స్ 2026 డ్రాఫ్ట్ ఫైనల్ ఎలక్ట్రోరల్ రోల్స్ లో పబ్లికేషన్ సమావేశము ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ,అర్హులైన ప్రతి ఒక్క రికీ ఓటు హక్కు కల్పించడమే...మిగతా 2లో

## లక్ష రూపాయల కోసం నిండు

# ప్రాణాన్ని పొట్టన పెట్టుకుంటారా

**జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



2



2

## బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు సన్మానం......

## శ్రీ ఆది మహావిష్ణు దేవాలయ హుండీ లెక్కింపు

చౌటుప్పల్, జనవరి 4 (ప్రజా జ్యోతి):

దేవలమ్మ నాగారం ప్రసిద్ధ పుణ్యక్షత్రం శ్రీ ఆది మహావిష్ణు ఆలయంలో సోమవారం హుండీ లెక్కింపు జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జంగం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన లెక్కింపులో మొత్తం రూ. 1,62,000 నగదు సేకరించబడినట్లు కమిటీ వెల్లడించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుర్వి గౌరీ, శ్రీను గౌడ్, అత్తాపురం వెంకట్ రెడ్డి, గట్టు సుధాకర్, పన్నాల రాజు రెడ్డి, రమేష్ దానయ్య, సాలయ్య, రాము మైసయ్య, సత్తయ్య, దాచేపల్లి మనోహర్ గుప్తా, శ్రీను, రాములు బిక్షపతి, శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుడు మహమూద్ కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత పరామర్శ

ఉద్యమకారుల త్యాగాలను మరువలేం: కల్వకుంట్ల కవిత







**కోదాడ టౌన్,జనవరి 04 (ప్రజా జ్యోతి):**

మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ప్రముఖ ఉద్యమకారుడు దివంగత ఎం.డి. మహమూద్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం పరామర్శించారు. కోదాడ పట్టణంలోని రోషమ్మ గారి వీధిలో ఉన్న మహమూద్ నివాసానికి వెళ్లిన ఆమె, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. 2021లో మహమూద్ మరణించిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, ఉద్యమ సమయంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మహమూద్ భార్య షహీనాజ్, కుమారుడు మజహర్‌లతో మాట్లాడి, వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# నందికొండ ఓటర్ల జాబితా ముసాయిదా పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

ధ్యేయంగా పనిచేయాలని సూచించారు ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు చిరునామాలు ఫోటోల విషయంలో ఎటువంటి తప్పులు లేకుండా జాగ్రత్తలుతీసుకోవాలి,మరణించిన వారు లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్ళిన వారి పేర్లను తొలగించేటప్పుడు క్షత్రస్థాయిలో పక్కాగా విచారణ చేపట్టాలి,18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు,ఓటర్ జాబితాను వార్డుల వారీగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని,ఏవైనా అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులోగా స్వీకరించి పరిష్కరించాలని పేర్కొన్నారు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ,ఫిర్యాదులకు తావులేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు,ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్,ఎన్నికల విభాగం సిబ్బంది,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయల కోసం నిండు ప్రాణాన్ని పొట్టన పెట్టుకుంటారా

## మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి రాజేష్ మృతి పట్ల స్పందించాలి

## పిల్లలు లేని మాకు నియోజకవర్గ ప్రజలే పిల్లలు అన్నారుగా రాజేష్ కూడా మీ బిడ్డెగా

## రాజేష్ మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి

## జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**కోదాడ టౌన్, జనవరి 04 ( ప్రజా జ్యోతి):**

లక్ష రూపాయల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దయ



లేకుండా వ్యవహరించి దళిత కుటుంబానికి చెందిన కర్ల రాజేశ్ ను పొట్టన పెట్టుకుందని జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని గాంధీ నగర్ లో ఇటీవల లాకప్ డెత్ కు గురైన కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. రాజేష్ ను రిమాండ్ చేసి నాలుగు రోజులపాటు హింసించడం దారుణం అన్నారు. దేశంలో మానవ హక్కులు లేనట్లుగా పోలీసులు అధికారులు వ్యవహరించారని విమర్శించారు. కేసు విషయంలో బీసీ వర్గానికి చెందిన సిఐని మాత్రమే సస్పెండ్ చేసి అగ్రవర్ణానికి చెందిన ఎస్సైని కాపాడటంలో ఆంతర్యం ఏమిటోనని ప్రశ్నించారు. రాజేశ్ కేసు విషయంలో మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతిలు స్పందించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పద్మావతి ఎక్కడికి వెళ్లినా నాకు పిల్లలు లేరు నియోజకవర్గ ప్రజలే మా పిల్లలు అని చెప్పడం తమకు ఎంతో నచ్చిందని కానీ కర్ల రాజేష్ లాక్ అప్ డేత్ విషయంలో ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాజేషు దళితుడు కాబట్టి మాట్లాడడం లేదా అని వెంటనే రాజేష్ బాధ్యులైన వారిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దళితులపై దాడులు జరుగుతున్న దళితుల పక్షన డిజిపితో మాట్లాడేందుకు అపాయింట్మెంట్ కోరిన ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులు, బీసీలు, బడుగు బలహీన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర కార్యదర్శి కందుల మధు, రాష్ట్ర నాయకులు సంజీవ్ నాయక్, జితేందర్, హరి ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, వడ్డేపల్లి కోటేష్ మాదిగ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, కార్ల శివ, కర్ల కమల్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు సన్మానం......

**మోతె జనవరి 04 (ప్రజాజ్యోతి)**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మోతె మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్లుగా పోటీ చేసి గెలిచినవారితో పాటు ఓటమి చెందిన అభ్యర్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్డులోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షమ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన సూచించారు.గెలుపుఓటములతో సంబంధం లేకుండా పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరినీ గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అలాగే గెలుపుతో పొంగిపోయేది లేదు ఓటమితో కుంగిపోయేది లేదని స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వర్ రావు, బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు....



# లిటిల్ బడ్స్ హై స్కూల్ లో ఫుడ్స్ ఫెస్టివల్ లో పాల్గొన కరెస్పాండెంట్ మల్లగారి శ్రీనివాస్

ప్రజాజ్యోతి(జనవరి 05):బీబీనగర్ మండల కేంద్రంలో లిటిల్ బడ్స్ హై స్కూల్ ఆవరణలో ఈ రోజు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ప్రోగ్రాంను ప్రారంభించిన పాఠశాల కరస్పాండెంట్ మల్లగారి శ్రీనివాస్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న బిన్న రుచులను వివిధ వంటకాలను పరిచయం చేయడానికి ఒక వేదికను ఏర్పాటు చేసి అందరినీ ఆహ్వానించడం జరిగింది అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అర్చకులు నరసింహాచార్యులను సన్మానించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**నార్కట్ పల్లి, జనవరి 4( ప్రజా జ్యోతి ):**

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డు లభించిన మాంద్ర అర్చకులు ఉత్తరా పల్లి నరసింహాచార్యులను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. గతంలో ఎన్నో రికార్డు స్థాయిలో అందుకున్న, ఆయనను అభినందిస్తూ ప్రత్యేకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొండ రమేష్, వార్డ్ మెంబర్ ఆలు దాసు మహేష్, మెట్టు రాములు, నాగరాజు, కుమ్మరి కుంట్ల రాజేష్, పాల్గొన్నారు.

# నల్ల దంపతులకు సన్మానం

**మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్**



**ఆలేరు జనవరి 4 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామ ఆరో వార్డు సభ్యులు గా నల్ల రేవతి సంపత్ నూతనంగా ఘనవిజయం సాధించడంతో మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా వైస్ ప్రెసిడెంట్ అరె ప్రశాంత్ గౌడ్ ఆదివారం శుభాకాంక్షలు తెలియజేసి మెమొంటో ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# మూటకొండూరు కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం

ఆలేరు జనవరి 4 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు కురుమ సంఘం అధ్యక్షలు బాల్ద సిద్ధులు మరియు కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేయడమైనది సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ గారు, ఒకటవ వార్డు బాల్ద సంధ్య మధు, రెండవ వార్డు రేగు మల్లేష్, నాలుగవ వార్డు నకిర్త యాదమ్మ ఉప్పలయ్య గారు, ఏడవ వార్డు బుగ్గ సిద్ధులు గారు, ఎనిమిదవ వార్డు ఆలేటి నాగరాజు గారు, 11వ వార్డు బుగ్గ నాగరాజు గారు, 12 వ జూకంటి మధుగారు గారికి సన్మాన సభ ఏర్పాటు చేసి శాలువాతో సత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కురుమ సంఘం అధ్యక్షలు కార్యవర్గ సభ్యులు కురుమ కులస్తులు మాజీ ప్రజా ప్రతినిధులు యువకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు అధ్యక్షలు వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు మరియు సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున సర్పంచి గారు గ్రామ ప్రజలకు కురుమ సంఘం నాయకులకు కులస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు .



# పేద పిల్లల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న దుర్గాపూర్ మదర్స వ్యవస్థాపకులు మౌలానా అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ అభినందనీయులు

**యాభై ఏళ్లుగా కోదాడ లో నైతిక విలువలతో వసతి తో కూడిన పూర్తి ఉచిత విద్య ను అందించడం అభినందనీయం**

**జమైతుల్ ఉల్ మా రాష్ట్ర అధ్యక్షుడు ఎహాసానోద్దిన్, ప్రధాన**

**కార్యదర్శి సబీర్ సాహెబ్**

**గురువు అబ్దుల్ ఖాదిర్ కు కారు బహుకరించి గురు భక్తి చాటుకున్న మదర్సా పూర్వ విద్యార్థులు**

**విద్యార్థుల్లో నైతిక విలువలు, ఆధ్యాత్మిక జిజ్ఞాస పెంపొందించడమే లక్ష్యం**

**మౌలానా అహమద్ నధ్వీ చైర్మన్ మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ**





**కోదాడ టౌన్, జనవరి 04 (ప్రజా జ్యోతి):**

పేద పిల్లల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న దుర్గాపూర్ మదర్స వ్యవస్థాపకులు మౌలానా అబ్దుల్ ఖాదిర్ అభినందనీయులని జమైతుల్ ఉల్ మా రాష్ట్ర అధ్యక్షుడు ఎహాసానోద్దిన్, ప్రధాన కార్యదర్శి సబీర్ సాహెబ్ లు అన్నారు. ఆది వారం కోదాడ లోని దుర్గాపురం మదర్సా లో జమైతుల్ ఉల్ మా రాష్ట్ర అధ్యక్షుడు ఎహాసానోద్దిన్ కు నిర్వహించిన అభినందన సన్మాన కార్యక్రమం లో వారు మాట్లాడారు. గత 50 ఏళ్లుగా వేలాది మంది పేద పిల్లలకు ఉచిత వసతి, ఉచిత ఆధ్యాత్మిక, సాధారణ విద్యను అందిస్తూ ప్రయోజకులు చేయడం లో పాఠశాల వ్యవస్థాపకులు అబ్దుల్ ఖాదర్ సాహెబ్ ప్రశంస నీయులన్నారు. కాగా పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ గురువు అబ్దుల్ ఖదీర్ కు కారు బహుకరించి తమ గురు భక్తిని చాటుకున్నారు. గురువు వల్లే తాము సమాజం లో ఉన్నత స్థాయి కి ఎదిగామని గురువు కు ఏమి ఇచ్చిన తమ ఋణం తీరదన్నారు. పూర్వ విద్యార్థులు గురువు కు బహుమతి గా కారు ఇవ్వడం పట్ల పూర్వ విద్యార్థులను ముఖ్య అతిథులు అభినందించారు.కాగా ఆర్గనైజర్ మదీనా మోడల్ స్కూల్ చైర్మన్ మౌలనా అహ్మద్ నధ్వి మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు, ఆధ్యాత్మిక జిజ్ఞాస పెంపొందించడమే తమ లక్ష్యం అన్నారు.కాగా వివిధ ప్రాంతాల నుండి వెయ్యి మందికి పైగా పూర్వ విద్యార్థులు, ఆధ్యాత్మిక వేత్తలు తరలి వచ్చారు. ఆర్గానైజర్ మౌలానా అహ్మద్ నధ్వి అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షుడు మౌలానా అత్తహర్, మిరాజుదిన్, మౌలానా హమీద్ సాబ్,హఫీజ్ అబ్దుల్ ఖదీర్, ముఫ్తీ అత్తహర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య లో కన్నుల పండువ గా సంక్రాంతి సంబరాలు



**ఆకట్టుకున్న గంగిరెద్దులు రంగవల్లులు**

**కోదాడ టౌన్,జనవరి 04 ( ప్రజా జ్యోతి):**

కోదాడపట్టణ పరిధిలోని శ్రీ చైతన్య రెసిడెన్షియల్ క్యాంపస్ లో విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ముందస్తుగానే సంక్రాంతి



సంబరాలను ఆదివారం కన్నుల పండువ జరుపుకున్నారు.. తొలుత భోగిమంటల తో చలికాచుకొని ఆ తర్వాత మహిళా ఉపాధ్యాయులు రంగవల్లులు తీర్చిదిద్దారు. అనంతరం హరిదాసుల వేషధారణలో చిన్నారులు. గంగిరెద్దుల సయ్యాట అలరించింది. సంక్రాంతి




పండుగలో ప్రత్యేకమైన బొమ్మల కొలువు పొంగలి వంట ఏర్పాటు చేయటం విశేషం. ఈ వేడుకలో విద్యార్థులు ఉపాధ్యాయులతో పాటు ప్రిన్సిపల్ గోపాలస్వామి డీన్ శేఖర్ పాల్గొన్నారు.



# బాధితులకు బిఆర్ఎస్ భరోసా అవసరమైతే బాధితుల పక్షన కోర్టుకు

## బాధితులకు గుండె ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే బొల్లం



**కోదాడ టౌన్, జనవరి 04 (ప్రజా జ్యోతి):**

కోదాడ పెద్ద చెరువు ను ఆక్రమించుకున్నారని వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు 372 మందికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే... నోటీసుల జారీ తో కంటిమీద కునుకు లేకుండా భయభ్రాంతులకు గురవుతున్న పట్టణ పరిధిలోని సాయిబాబా థియేటర్ సమీపంలోని వీధులలో రేకుల ఇల్లు ,గుడిసెలు తిరిగి బాధితులను సోమవారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గుండె ధైర్యం చెప్పి ఓదార్చారు.. నోటీసులు జారీ అయిన 372 మందిలో 200 మంది దారిద్ర రేఖ దిగువ బాగానఉండి కూలీ నాలి చేసుకొనే నిరుపేదలు ఉండటం గమనార్హం.... 50 సంవత్సరాల నుండి ఇక్కడే జీవిస్తున్నామని 40 గజాల స్థలంలో ఇల్లు కట్టుకొని పొట్ట కూటి కోసం కూలికెళ్తూ బతుకుతుంటే ఈ మాయదారి నోటీసులతో కంటిమీద కునుకు లేదని తమ గోడును వెళ్లబోసుకున్నారు.. వేల గజాల ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని మా మీద ఈ జులుం ఏమిటని కన్నీటి పర్యంతరమయ్యారు.. మమ్మల్ని చంపిన తర్వాతే మా ఇల్లు కూలగొట్టాలని మాజీ ఎమ్మెల్యే ఎదుట స్పష్టం చేశారు.. ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, మీ పక్షన న్యాయ, ప్రత్యక్షపోరాటం చేస్తానని బాధితులకు భరోసా ఇచ్చారు.. బాధితులు ఆక్రమణదారులైతే ఇళ్ల నిర్మాణానికిఅనుమతులు ఎలా ఇచ్చారని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు.. ఇంటి పన్ను నీటి పన్ను కరెంటుబిల్లులు చెల్లిస్తున్నప్పుడు ఈ విషయం ఎందుకు గుర్తుకు రాలేదని అసహనం వ్యక్తం చేశారు.. కోర్టు నోటీసుల పేరుతో రెవెన్యూ మున్సిపల్ అధికారులు బాధితులను భయభ్రాంతులను చేయటం సమంజసం కాదన్నారు.. అనుమతులు ఇచ్చిన అధికారులే బాధితుల పక్షన నోటీసులకు సమాధానం చెప్పాలన్నారు... ఓ పక్క కోదాడ మున్సిపాలిటీ పరిధిలో అధికారులు లంచాలకు అలవాటు పడి ప్రభుత్వ స్థలాలను ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని అపార్ట్మెంట్లు కట్టుకున్న దురాక్రమణదారులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని.. పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా నిరుపేదలను ఆక్రమణదారులు అనటం శోచనీయమన్నారు. మరొక్కసారి బాధితులను ఇబ్బంది పెడితే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. బాధితులకు అండగా ఉంటామని, మీ ఇళ్లకు నేనే భరోసా అని మాజీ ఎమ్మెల్యే బొల్లం బాధితులకు గుండె ధైర్యం కల్పించారు.. ఆయన వెంట టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్ మాజిక కౌన్సిలర్ చింతల నాగేశ్వరరావు ముఖ్య నాయకులు ఉన్నారు.

# జాగృతి జనం బాటకు ఘనస్వాగతం

## కోదాడ లో జాగృతి జనం బాట భారీ ర్యాలీ

### కేసీఆర్ బిడ్డ కవిత నుచూసేందుకు మహిళలుఆసక్తిజాగృతి జనం బాటకు ఘనస్వాగతం

### కేసీఆర్ బిడ్డ కవిత నుచూసేందుకు మహిళలు ఆసక్తిరహదారి వెంట సెల్ఫీలు కరచాలనికి ఉత్సాహం

**కోదాడ టౌన్, జనవరి 04 (ప్రజా జ్యోతి):**

మేధావులతో సమాలోచన, ప్రజల తో మమేకం అనే అంశాలతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన జాగృతి



జనం బాట ఆదివారం కోదాడకు చేరింది. కాగా సూర్యాపేట నుండి బయల్దేరిన ఆమె బైపాస్ రోడ్డు నుండి కోదాడలోని ఖమ్మం క్రాస్ రోడ్డుకు ర్యాలీగా తరలి వెళ్లారు చేరుకున్నారు. ఈ సందర్భంగా జన జాగృతి రాష్ట్ర కార్యదర్శి , జిల్లా ఇంచార్జీ కందుల మధు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో గిరిజన మహిళలు వేషధారణలో బతుకమ్మలతో ఘన



స్వాగతం పలికారు. అనంతరం ఖమ్మం క్రాస్ రోడ్ నుండి రంగా థియేటర్ వరకు జాగృతి క ఉత్సాహం..మేధావులతో సమాలోచన, ప్రజల తో మమేకం అనే అంశాలతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన జాగృతి జనం బాట ఆదివారం కోదాడకు చేరింది. కాగా సూర్యాపేట నుండి బయల్దేరిన ఆమె బైపాస్ రోడ్డు నుండి కోదాడలోని ఖమ్మం క్రాస్ రోడ్డుకు ర్యాలీగా తరలి వెళ్లారు చేరుకున్నారు. ఈ సందర్భంగా జన జాగృతి రాష్ట్ర కార్యదర్శి , జిల్లా ఇంచార్జీ కందుల మధు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో గిరిజన మహిళలు వేషధారణలో బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఖమ్మం క్రాస్ రోడ్ నుండి రంగా థియేటర్ వరకు జాగృతి కార్యకర్తలతో తరలి వెళ్ళారు. రహదారి వెంట సెల్ఫీలు కరచాలనికి



మహిళవలు ,అభిమానులు ఉత్సాహం చూపించారు. కొద్ది దూరం ర్యాలీ లో నడిచిన ఆమె అనంతరం తన కారులో కూర్చొని జనానికి అభివాదం చేస్తూ ర్యాలీ లో పాల్గొన్నారు.కేసీఆర్ బిడ్డ అంటూ కవిత ను చూసేందుకు జనం ఎగబడ్డారు. కాగా ఆమె రాక ఆలస్యం కావడం తో ర్యాలీ లో ప్రసంగించలేదు. అనంతరం ఆమె రాష్ట్ర కార్యదర్శి కందులు మధు నివాసం లో భోజనం చేసి అనంతరంపోలీస్ కస్టడీ లో మృతి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ కుటుంబాన్ని ప్రమర్శించేందుకు వెళ్ళారు.

# స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

## స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు





**కోదాడ టౌన్, జనవరి 04 (ప్రజా జ్యోతి):**

స్వర్ణ భారతి ట్రస్ట్ పేదలకు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని వాసవిభవన్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి చూపు సరిగా లేక బాధపడే వారికి ఈ వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ట్రాస్ట్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పేదలకు ఉపయోగపడే విధంగా మరెన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. కాగా ఈ శిబిరంలో 285 మంది కంటి పరీక్షలు చేసుకోగా ఆపరేషన్లు అవసరమైన 75 మందికి లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి నందు ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చారు గుండ్ల ప్రవీణ, రాజశేఖర్, కోశాధికారి చెన్నకేశవరావు, యాదా శ్రీనివాసరావు, సుధాకర్, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థుల శ్రమదానం

**భువనగిరి,రూరల్ జనవరి**

4(ప్రజాజ్యోతి)జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల భువనగిరి ఎన్ఎస్ఎస్,యూనిట్స్ వన్ టూ త్రీ,ఆధ్వర్యంలో భువనగిరి,మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో శీతాకాల,ప్రత్యేక శిబిరం రెండవ,రోజులో భాగంగా ఎన్ఎస్ఎస్,వాలంటీర్లు గ్రామంలోని వివిధ వార్డులను శుభ్రం చేయడం జరిగింది.ఈ సందర్భంగా,జాగృతి కళాశాల విద్యార్థులను ఉద్దేశించి గ్రామ సర్పంచ్,జెక్క రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో గ్రామస్తులంతా కలిసి చెత్తాచెదారం ,శుభ్రం చేసుకోవాలని,అన్నారు.అదేవిధంగా గ్రామ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే



గ్రామస్తుల కు ఎటువంటి రోగాలు రావని మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు.అలాగే జాగృతి కళాశాల ఎన్ ఎస్ ఎస్ సుచి శుభ్రత పై అవగాహన కల్పించి గ్రామానికి సుందరికర చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు న్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వెంకటేష్ ఇస్తారి సుధా,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# 5000 ఆర్థిక సహాయం అందజేత



**ఆలేరు జనవరి 4( ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఇటీవల మరణించిన చౌడబోయిన మల్లేష్ కుటుంబ సభ్యులను సర్పంచ్ వడ్ల శోభన్ బాబు పరామర్శించి వారికి రూపాయలు ఐదువేలు5000 ఆర్థిక సహాయం అందించరూ. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం ఇస్తారి ,వార్డు సభ్యులు చౌడబోయిన కనకయ్య ,అంజయ్య, లావణ్య ,రవి, చౌడబోయిన సురేష్, నరేష్, సుధాకర్, మైసయ్య ,కనకయ్య ,ఎల్లయ్య ,పరశురాములు, గణేశా, రమేష్ ,నరసయ్య ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఇటీవల మరణించిన చౌడబోయిన మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూపాయలు ఐదువేలు5000 ఆర్థిక సహాయం అందించిరూ. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం ఇస్తారి వార్డు సభ్యులు చౌడబోయిన కనకయ్య అంజయ్య లావణ్య రవి మరియు చౌడబోయిన సురేష్ నరేష్ సుధాకర్ మైసయ్య కనకయ్య ఎల్లయ్య పరశురాములు గణేశా రమేష్ నరసయ్య అంజయ్య ఉమాపతి ఇండ్ల నరేష్ , ఉమాపతి ఇండ్ల నరేష్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ఆనాటి మధుర తీపి జ్ఞాపకాలు

**ఆలేరు జనవరి 4 (ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శరాజిపేట జిల్లా పరిషత్ పాఠశాలలో 2000బి2001 సంవత్సరంలో పదో తరగతి చదవిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుర తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాతికేళ్ల తర్వాత ఒకే చోట అందరు స్నేహితులు చేరి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. చిన్ననాటి మిత్రులను కలుసుకున్న వేళ వారి యోగక్షమాలు అడిగి తెలుసుకున్నారు. తమ జీవితాలకు బాటలు వేసి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను స్మరించుకుంటూ గురువులను సన్మానించుకుంటూ గురువుల ఆశీస్సులు పొందారు. అప్పట్లో పాఠశాలల్లో గురువులు విద్యార్థులను పరీక్షంచిన తీరు గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ఆడిపించిన క్రీడలను గుర్తు చేసుకున్నారు.



అనంతరం ఉపాధ్యాయులతో కలిసి సంక్షప్త భోజనం చేశారు. ఉపాధ్యాయులను శాలువతో సన్మానించి మెమొంటలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు మల్లారెడ్డి, రాములు, రాజు, విద్యార్థులు చిలుకు స్వామి, శ్రీధర్, మహేందర్ ,నాగరాజు, నిషిత, తదితరులు పాల్గొన్నారు

# హెల్మెట్ ధరించాలి ప్రాణాలను కాపాడాలి

## ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి

### రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవగాహన కార్యక్రమం

**కోదాడ టౌన్, జనవరి 04 ( ప్రజా జ్యోతి):**

హెల్మెట్ ధరించి ప్రాణాల కాపాడుకోవాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని రంగ థియేటర్ చౌరస్తాలోరోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. ట్రాఫిక్ నియమాలతో ప్రమాదాలను తగ్గించవచ్చని ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యమే ప్రాణాపాయానికి దారి తీస్తుందని, శిరస్త్రాణం ధరించడం ద్వారా తలగాయల నుంచి రక్షణ లభిస్తుందని వివరించారు. ప్రమాదాల సమయంలో శిరస్త్రాణం ప్రాణరక్షకంగా మారుతుందని చెప్పారు.వాహనం నడిపేటప్పుడు వేగ నియంత్రణ పాటించడం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం, సంకేతాలను గౌరవించడం వంటి నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కుటుంబ భద్రత కోసం ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. రోడ్డు భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకున్నారు. ప్రజల







సహకారంతోనే ప్రమాద రహిత రహదారులు సాధ్యమవుతాయని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సత్యనారాయణ, కానిస్టేబుల్ ఉపేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ జనవరి 04(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని వెల్వర్తికి చెందిన బహుజన సమాజ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుండు కృష్ణ ఇటీవల గుండె పోటుతో మృతి చెందడంతో ఆదివారం కృష్ణ దశదిన కర్మ సందర్భంగా బహుజన సమాజ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్ర శేఖర్ ముదిరాజ్ పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేడి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి 30 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్,జిల్లా ఇంచార్జ్ మొరిగాడి శ్రీశైలం గౌడ్,సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎర్ర రాంబాబు,జిల్లా కోర్డినేటర్ దయాకర్ మౌర్య, కొంగరి బాల్ రాజు, బాసాని మహేందర్, జహంగీర్, బిక్షపతి,మండల అధ్యక్షుడు సుక్క శ్రీకాంత్, తుర్కపల్లి మండల అధ్యక్షుడు చింత సత్తయ్య,మండల నాయకులు ముప్పిడి నవీన్,చందు తదితరులు పాల్గొన్నారు.ది

# ఉద్యమకారుడు నర్సిరెడ్డికి కన్నీటి వీడ్కోలు

**వలిగొండ జనవరి 04(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసి రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమంలో జైలు జీవితం అనుభవించిన మండలంలోని ఏదుళ్ళగూడెం చెందిన నోముల నర్సిరెడ్డి అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న డాక్టర్ చెరుకు సుధాకర్,నర్సిరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మొగుళ్ళ శ్రీనివాస్, పనుమటి దామోదర్ రెడ్డి,సంగిశెట్టి క్రిస్టఫర్, తుమ్మల వెంకటరెడ్డి,పలుసం రమేష్,కొమురెల్లి సంజీవరెడ్డి, డేగల పాండు,నరేష్ రెడ్డి,

ఈతప మల్లేశం,సాయిని యాదగిరి,మారగొని శ్రీనివాస్ గౌడ్,పబ్బు నరసింహ,శీలం స్వామి, ఎక్కల దేవి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

**– బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నర్సోత్తమ్ రెడ్డి**

భూదాన్ పోచంపల్లి, జనవరి 04 (ప్రజాజ్యోతి)

మున్సిపల్ ఎన్నికల్లో పోచంపల్లి పట్టణంలో బీజేపీ అత్యధిక స్థానాలు గెలిచి సత్తా చాటాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నర్సోత్తమ్ రెడ్డి పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ పోచంపల్లి మున్సిపల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ అధ్యక్షులు డబ్బికార్ సాహెష్ అధ్యక్షతన పట్టణ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, పట్టణ ఇంచార్జీ దాసరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నర్సోత్తమ్ రెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ గంజి బసవలింగం, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



# మెరుగైన కంటి వైద్యం అందిస్తా

## ఎవరు అధైర్య పడొద్దు కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఆపరేషన్ చేయిస్తా

## కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా

**మునుగోడు, జనవరి, 1, (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని లో 11 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రజలు ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు జనవరి 19, 2025 న మొదలైన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల ను వివిధ మండలాలలో కొనసాగిస్తూ 1490 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి ఆపరేషన్లు పూర్తి చేయించారు ఈరోజు 11 విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు నియోజకవర్గ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి ప్రారంభించారు అనంతరం ఐదు కౌంటర్లలో కంటి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించి కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు నేనున్నానని భరోసా ఇచ్చారు ఈ





కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

# బీర్ల ఐలయ్య ని కలిసి నిధులు మంజూరు కోరిన నాయకులు

**రాజపేట జనవరి 4 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ విప్ ఆలేరు యం.యల్.ఏ. బీర్ల ఐలయ్య ని ఆదివారం నిధులు అభివృద్ధి పనుల కోసం మంజూరి కోరుతూ వినతి పత్రం అందజేశారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేమిలే మహేందర్ గౌడ్, రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్ ఆధ్వర్యంలో గ్రామ ఉప సర్పంచ్ కళకుంట్ల కళ్యాణి రాజు, వార్డు సభ్యులు కళకుంట్ల లక్ష్మ శేఖర్ , ఉంచేంతల రాధ స్వామి, కటకం ప్రశాంత్, బల్ల హరీష్, గవ్వల శ్రావణి సిద్దు, వడ్లకొండ మధు, ఎర్ర మల్లేశం, దొంకేన శైలజ భాస్కర్, ముఖ్య నాయకులు గవ్వల లక్ష్మ, తమ్మలి నర్సమ్మ, కళకుంట్ల చిన్న పోషయ్య బల్ల మురళి, సామల భాస్కర్, కళకుంట్ల కిషన్, బీధన శ్రీధర్, గుజ్జుక బాలరాజు, బీధన మల్లేశం, కళకుంట్ల సంపత్, బత్తెం అశోక్, కళకుంట్ల భాస్కర్ కలిసి రఘునాథపురం అభివృద్ధి పనుల గురించి లిడబుల్ రోడ్డు వెంట 1.6 కిలో మిటర్ సైడ్ డ్రెన్ నిర్మాణం దేవాదాయ శాఖ ధ్వరా శివాలయం పునర్నిర్మాణం, వాటర్ ఫిల్టర్



వివిధ వార్డు లో సీసీ రోడ్లు నిర్మాణం వార్డు లో సైడ్ డ్రెన్ నిర్మాణం రఘునాథపురం నుండి బాలమ్మ గూడెం బిటి రోడ్డు నిర్మణం రఘునాథపురం నుండి గౌరయిపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణం డీటీర్ రెండు ట్రాస్ఫరాలు గ్రామంలో సరిపడా కరెంట్ సిమెంట్ పోల్స్ విధిదీపాలు మంజూరు నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ హాస్టల్ ని జూనియర్ కాలేజి మంజూరు వివిధ సంఘలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కై వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ విప్ ఆలెరు యం.యల్.ఏ. బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించి అన్ని విధాలుగా పనులు విడతల వారిగా పూర్తి చేద్దామని హామీ ఇచ్చారు. ఎన్నికలలో హామి ఇచ్చిన ప్రకారం రఘునాథపురం గ్రామనుండి వీరారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు 60 కోట్ల 78 లక్షల తో మంజూరుకి కృషిచేసి టెండర్ ప్రాసెస్ చెపిస్తు రోడ్డు పనులు పూర్తి చేయుటకు సహకరిస్తున్నందుకు రఘునాథపురం గ్రామ ప్రజల తరపున ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# లారీ బైకు ఢీకొని ఇద్దరు యువకులు మృతి

**వలిగొండ జనవరి 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

లారీ బైకు ఢీకొని ఇద్దరు యువకులు మృతిచెందిన ఘటన మండలంలోని నర్సాపురంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నర్సాపురం (బోడబండగూడెం) వద్ద మోత్కూర్ మండలంలోని ముశిపట్లకు చెందిన కుక్కల సాయి కిరణ్ (19), దాచారం కు చెందిన బొల్ల దీక్షత్ (21) ఇద్దరు మిత్రులు కలిసి తన బైకుపై భువనగిరికి వెళుతుండగా ఎదురుగ వచ్చిన లారీ ప్రమాద వశాత్తు బైకును డీకొట్టడంతో ఇద్దరు లారీ టైర్ల కిందకు దూరి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి మృతదేహాలను పోస్టుమార్తరం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై యుగేందర్ తెలిపారు.



# భేగంపేట లో ఘనంగా జిట్టా రామచంద్రారెడ్డి 32 వర్ధంతి.

రాజాపేట, జనవరి 4 (ప్రజా జ్యోతి) పేదల కోసం భూ పోరాటాలు చేసి భూములు పంచి ఆదర్శ మూర్తులుగా కమ్యూనిస్టులు



పేరుపొందారని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు చిగుళ్ల లింగం అన్నారు. ఆదివారం రాజపేట మండలంలో బేగంపేట గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జిట్ట రామచంద్రారెడ్డి (32) వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. జిట్టా రామచంద్ర రెడ్డి స్థూపానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ళ లింగం మాట్లాడుతూ గ్రామములో భూ పోరాటాలు చేసి వందల ఎకరాల భూములు పేదలకు పంచిన వ్యక్తి జిట్ట రామచంద్ర రెడ్డి అని అన్నారు. గ్రామంలో రైతు సంఘాలు పెట్టి రైతుల సమస్యలు పరిష్కరించేవారని, కూలి సంఘాలు పెట్టి కూలీలకు కూళ్లు పెంచేవారని అన్నారు. రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పెద్దపెద్ద భూ సమస్యలు పరిష్కరించేవారని అట్లాగే ఏ పంచాయతీ అయినా గ్రామంలో మాట్లాడేవారని అన్నారు. ఇంత పెద్ద నాయకుడు కమ్యూనిస్టు పార్టీ ఉండడం వలన పేదల సమస్యలు పరిష్కరించబడ్డాయని అన్నారు. అట్లాగే గ్రామ రక్షణ కమిటీలో కీలకపాత్ర పోషించాలని కొనియాడారు. ఇప్పటి యువత కమ్యూనిజం వైపు నడవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మూలపోచయ్య, ఒగ్గు కరుణాకర్,మూల హరినాథ్, బహుపటి వెంకటయ్య, నాగారం బిక్షపతి, నాగారం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా నినాదాలు చేశారు

# చల్లూరు మృతుల కుటుంబాలకు క్వింటాల్ బియ్యం అందజేత.

రాజపేట జనవరి 4 (ప్రజా జ్యోతి) రాజపేట మండలం లోని చల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన గంగు అండాలు , పల్లెపాటి అండాలు కుటుంబాలనీ గ్రామ శాఖ అధ్యక్షులు శాగ నవీన్ యూత్ అధ్యక్షులు నంగునూరు మనీ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లిప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత లి సహకారంతో వారి కుటుంబాలకి 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్లూరు గ్రామ సర్పంచ్ భీమగాని రూప బాల్ నర్సయ్య , ఉప సర్పంచ్ బొంత సుధాకర్. 8వ వార్డు సభ్యులు గంగు రాజి రెడ్డి , 4వ వార్డ్ సభ్యులు సొల్లేటి స్వామి ,5వ వార్డ్ సభ్యులు భీమగాని కవిత బడేరామచంద్రం ,యదేందర్,కోట మల్లేష్, గుజ్జుక ఉపేందర్, , గ్యార రాములు, చాడబంగారి, సట్ట శ్రీ కాంత్ , మీసా కృష్ణ, పల్లెపాటి ప్రవీణ్ , బడే కృష్ణ, ఎర్ర శ్రీకాంత్ , కాకరం తిరుపతి , గంగు జలంధర్ రెడ్డి , గుంటి నవీన్ సి. హెచ్. భరత్.అనిల్, మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# నాంపల్లిలో అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్

నాంపల్లి,జనవరి, 04(ప్రజా జ్యోతి):నాంపల్లి పట్టణ గ్రామ పంచాయతీ పరిధిలో గత రెండు, మూడేళ్లుగా పేరుకుపోయిన పిచ్చి మొక్కలను, కంప చెట్లను స్థానిక సర్పంచ్ నక్క చంద్రశేఖర్,ఉప సర్పంచ్ పానగంటి వెంకటయ్య లు కొబ్బరికాయ కొట్టి జేసీబీ



సాయంతో దగ్గరుండి పారిశుధ్యం పనులు శుభ్రం చేయించారు.అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణ కోసం పట్టణ కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కామిశెట్టి నాగరాజు, జాల కిరణ్, నాయకులు కామిశెట్టి పాండు, గౌర్ కిరణ్, గంజి సంజీవ,మునగాల శ్రీధర్ రెడ్డి , సైదులు, రాము, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ చలమల కృష్ణారెడ్డి

చలమల్లకు కాంగ్రెస్ పార్టీకి సంబంధంలేదు.

కాంగ్రెస్ పార్టీని డిస్టబ్ చేస్తే ఊరుకునేది లేదు.

కాంగ్రెస్ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు

మునుగోడు, జనవరి, 1, (ప్రజా జ్యోతి)



మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధంలేని చలముల కృష్ణారెడ్డి పార్టీ చేరికలంటూ కాంగ్రెస్ పార్టీని డిస్టర్బ్ చేస్తే ఊరుకునేది లేదని మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. చలమల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని కాంగ్రెస్ పార్టీకి చలమల కృష్ణారెడ్డికి ఎలాంటి సంబంధం లేదని గతంలో యాదాద్రి, నల్గొండ జిల్లాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తేల్చి చెప్పారని గుర్తు చేశారు. మునుగోడు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో పనిచేసేందుకు కార్యకర్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలు అంటూ చెలమల కృష్ణారెడ్డి హుషారు చేస్తే భవిష్యత్తులో మునుగోడులో తిరుగనియ్యమని హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాల వెంకన్న యాదవ్, పాల్వాయి చెన్నారెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ సర్పంచులు, ఉప సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# నేడే ముసాయిదా ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలతో సమావేశం

భూదాన్ పోచంపల్లి, జనవరి 04 (ప్రజాజ్యోతి)



పోచంపల్లి పురపాలక సంఘ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, సలహాలు మరియు సూచనలు స్వీకరించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.అంజన్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశం జనవరి 5, 2026న ఉదయం 11 గంటలకు పోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జరగనుంది. ముసాయిదా ఓటర్ల జాబితాలోని తప్పులు, చేర్పులు, తొలగింపులపై రాజకీయ పార్టీల అభిప్రాయాలను తెలుసుకోవడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని అధికారులు వెల్లడించారు. కావున సంబంధిత అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరై తమ సూచనలు, అభ్యంతరాలను తెలియజేయాలని మున్సిపల్ అధికారులు కోరారు.

# వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

గుండాల, జనవరి 04 (ప్రజా జ్యోతి):

గుండాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొడపర్తి భాస్కర్ స్వగృహంలో ఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని గురుస్వామి ఆవుల కొండయ్య పర్యవేక్షణలో



గురుస్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం సమస్త దేవతా ప్రార్థన, గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం అష్టోత్తర శతనామావళి, దూపము,



నైవేద్యము, కర్పూర హారతి నిర్వహించారు. తదుపరి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పూజ, అష్టోత్తర శతనామావళి, దూపము, నైవేద్యము, హారతులు నిర్వహించారు. ఆపై శ్రీ అయ్యప్ప స్వామి పూజ, అయ్యప్ప స్వామి అధాంగ పూజ, అష్టోత్తర శతనామావళి, దూపము, దీపము, నైవేద్యము, హారతి, అయ్యప్ప స్వామి శరణు ఘోషలతో భక్తిశ్రద్ధలతో పూజలు కొనసాగాయి. స్వామివారికి 18 రకాల కలశాలతో అభిషేకం, అలాగే పాలు, పెరుగు, నెయ్యి తదితర 18 రకాల ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పుష్పాభిషేకం చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించి పడి పూజను నిర్వహించి పడిని వెలిగించారు. తదుపరి మంత్రపుష్పం, ఆత్మ ప్రదక్షణ, భూతనాథ స్తోత్ర రత్నావళి, మంగళ హారతి, క్షమాపణ మంత్రంతో పూజా కార్యక్రమాన్ని ముగించారు. ఈ మహా పడిపూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి ఆవుల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాందాస్ తండ లో అభివృద్ధి పనులకు సర్పంచ్ శ్రీకారం

నాంపల్లి,జనవరి,04(ప్రజాజ్యోతి):మండలంలోని రాశీదాస్ తండ గ్రామపంచాయతీ పరిధిలో విధులలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లు మరియు ఖాళీ స్థలంలో వున్న పిచ్చి మొక్కలను ఆదివారం స్థానిక సర్పంచ్ మెగావత్ చిట్టి శ్రీనివాస్ నాయక్, ఉపసర్పంచ్ మెగావత్ రమేష్, కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులుకు శ్రీకారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానన్నారు. ప్రజలందరూ గ్రామాభివృద్ధి కొరకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డ సభ్యులు వర్య స్వప్న శ్రీను,మెగావత్ అశోక్,లలిత శ్రీను, మాజీ సర్పంచ్ ఎస్, తావుర్య, ఎం. లాలు, జాను ,ఎం కృష్ణా, వి. రమేష్, ఎం.రవి మాజీ ఉపసర్పంచ్ ఎం.సందీప్, ఎస్. జైపాల్, గోపి, ఎం.లచ్చిరామ్, కె .భాస్కర్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎస్ కే జానీ జన్మదిన వేడుకలు

నార్కట్ పల్లి, జనవరి 4 ( ప్రజా జ్యోతి ): నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండల బిఆర్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్ కే జానీ జన్మదిన వేడుకలు ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జానీ మాట్లాడుతూ... ఆటో వర్క్ యూనియన్ సమస్యలపై పోరాడుతానని, మైనార్టీ నాయకుల సంక్షమమే నా సంకల్పమని, పార్టీ ఉన్న లేకున్నా ప్రజల కోసమే పోరాడుతామని జన్మదిన సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి మారయ్య, రమేష్, ప్రతాప్ రెడ్డి, అంజి, మంద రవి, మహేష్, నరసింహ, సాయి, సైదులు, పాల్గొన్నారు.



# గుంటూరు వేదికగా ప్రపంచ తెలుగు మహాసభలు

గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం మూడో ప్రపంచ తెలుగు మహాసభలు-2026 గుంటూరు జిల్లాలో జరగనున్నాయి. జనవరి 3, 4, 5 తేదీల్లో జరిగే ఈ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్‌హెచ్-16 పక్కనే ఉన్న శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరం ఈ వేడుకలకు ఆతిథ్యమివ్వనుంది. ఈ సభలకు తెలుగువారి అనురాగ సంగమంగా నామకరణం చేశారు. ప్రజా గాయకుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ గత కొన్ని నెలలుగా మహాసభలను విజయవంతం చేసేందుకు శ్రమిస్తున్నారు. 40 దేశాలకు చెందిన 62 తెలుగు సంఘాలకు ఇప్పటికే ఆహ్వానాలు పంపగా తాము తప్పక పాల్గొంటామని ఆయా అసోసియేషన్లు సమాచారం పంపాయి. మూడు రోజుల పాటు మొత్తం 22 సాహితి సదస్సులు జరుగుతాయి. 4వ తేదీన ఉత్తరాఖండ్ నుంచి వచ్చే ఆదిశంకర పీఠాధిపతుల ప్రవచనం ఉంటుంది.

# స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మంత్రి విఫలం..!

## పేరుకే వంద పడకల దవఖాన.... సూది ఉంటే దూది ఉండదు

## -రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్ నగర్ అసెంబ్లీ సీటును జాగృతి కైవసం చేసుకుంటుంది

## -తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**హుజూర్ నగర్ జనవరి 04 (ప్రజా జ్యోతి)**

హుజూర్ నగర్ నియోజకవర్గం లో మంత్రి ఉన్న అభివృద్ధి లో మాత్రం వెనుక బడి దన్నారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మంత్రి వైఫల్యం కనిపిస్తుందని కవిత ఆరోపించారు. పేరుకే వంద పడకల ఆసుపత్రి అయినా సరిపడా వైద్యులు సిబ్బంది లేక సకాలంలో వైద్యం అందక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న పరిశ్రమల కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వం ఎలాంటి నియంత్రణ చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని మండిపడ్డారు. ప్రభుత్వం కృష్ణా జలాలను కాపాడి భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. 30,000 ఎకరాలకు నీరు అందించే మూసి నది గేట్లు ఊడిపోయిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పులిచింతల ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 13వేల ఎకరాల సున్నపుగా గని నిక్షపాలున్న భూములను కోల్పోయిన ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తెలంగాణ సిద్ధించిన రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ ఇప్పటికీ అలాగే ఉండిపోయింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడానికి ప్రధాన కారణమైన ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు చేరువ కాలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హౌసింగ్ మంత్రిగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ మంత్రిగా ఉన్నా కూడానేటి వరకు నియోజకవర్గ ప్రజలకు పూర్తిస్థాయిలో ఇళ్లను అందజేయలేదని విమర్శించారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీలలో నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆవితరాల భవిష్యత్తుకు కోసం దీర్ఘకాలిక ఆలోచనలు చేయాలని హితవు పలికారు. తెలంగాణ జాగృతికి హుజూర్నగర్ కి విడదీయరాని బంధం ఉందని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్నగర్ అసెంబ్లీ సీటును కైవసం చేసుకుంటామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర జిల్లా నియోజకవర్గస్థాయి నాయకులు షరీఫ్, లక్ష్మణ్, మస్తాన్, కేఎల్ఎన్ రావు, జిల్లా అధ్యక్షురాలు జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, రహిమ బేగం, తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ కోర్టుకు తొలి ప్రభుత్వ న్యాయవాది గా వాకిటి నరసింహారెడ్డి



**చౌటుప్పల్ జనవరి 4 ( ప్రజా జ్యోతి )**

చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు తొలి ప్రభుత్వ న్యాయవాదిగా వాకిటి నరసింహారెడ్డిని తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆయనకు నియామక పత్రం అందజేశారు. పెద్దకొండూరు గ్రామానికి చెందిన నరసింహారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయవిద్య పూర్తి చేసి 2010 నుంచి న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. న్యాయవాదిగా ఆయన ప్రాక్టీస్‌ను మొదట రంగారెడ్డి జిల్లా కోర్టులో ప్రారంభించి, 2021లో చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కొనసాగించారు. చౌటుప్పల్ కోర్టుకు ప్రభుత్వ న్యాయవాది అవసరాన్ని గుర్తించి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు పలు వినతిపత్రాలు సమర్పించిన ఆయన, ప్రభుత్వం తొలి న్యాయవాదిగా నియమించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. నియామకంపై స్థానిక న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మళ్లీ మొదలయ్యింది దొంగతనాలు

**అప్రమత్తంగా ఉండాలంటున్న రైతులు**

**మోటర్ల రాగి వైర్ దొంగిలించుకుపోయిన గుర్తు తెలియని వ్యక్తులు**

**మునుగోడు, జనవరి,1 (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని వ్యవసాయ బావుల దగ్గర బోర్లకు సంబంధించిన సర్వీస్ వైర్లను దొంగలిస్తున్న గుర్తుతెలియని దొంగలు నిన్న రాత్రి దొమ్మటి శ్రీను తండ్రి బిక్షమయ్య అనే వ్యక్తి కి మునుగోడు శివారులో వ్యవసాయ భూమి కలదు. అయితే అట్టి అతను మోటార్ బోర్ కు ఏర్పాటు చేసుకున్న కరెంట్ రాగి వైరును నిన్న రాత్రి గుర్తుతెలియని దొంగలు ఎవరు లేని సమయంలో దొంగలించకపోయినారు, అదే విధంగా చుట్టూ ప్రక్కల రైతుల యొక్క బోర్ మోటార్ ల రాగి వైరు దొంగిలించుకుపోయినారు. ఇట్టి విషయంలో సదరు దొమ్మటి శ్రీను మునుగోడు పిఎస్ నందు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. మరియు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం వారు వచ్చి ఆధారాలు సేకరించనైనది ఇట్టి దొంగలని కఠినంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు దీనికి స్పందించిన ఎస్సై వెంటనే స్పందించి నిందడిని పట్టుకొని ఎంక్వయిరీ చేయడం జరుగుతుంది త్వరలో పూర్తి వివరాలు ఇస్తామన్న ఎస్సై ఇరుగు రవి






# ఘనంగా గుర్రం లక్ష్మరెడ్డి జన్మదిన వేడుకలు

**వలిగొండ జనవరి 04(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మరెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు మండలంలోని వేములకొండ శ్రీ మత్స్యగిరి లక్ష్మ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆయన తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ జిఎల్ఆర్ ఫౌండేషన్ అధినేత గుర్రం లక్ష్మరెడ్డి గ్రామ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారని,ఆయన ఇలాంటి వేడుకలను మరెన్నో జరుపుకోవాలని,ఆ మత్స్యగిరి లక్ష్మనరసింహస్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్,మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కందుల శ్రీను,వార్డు సభ్యులు కొండం కృష్ణమూర్తి,కందుల సంధ్య మహేష్,కందుల శివకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం శంకరయ్య సిరికొండ



జహంగీర్, నోముల వెంకటేష్,కొండం అశ్విన్ కుమార్,రేపాక శ్రీనివాస్ రెడ్డి,కదిరేణి మురళి, బందారపు ఆంజనేయులు, మాద సతీష్,బోదాసు బాలరాజు,జువ్వగాని మహేష్, ఖమ్మంపాటి రమేష్,కొమ్ము రాజు,నోముల ప్రవీణ్,నల్లమస దయాకర్,నోముల భాస్కర్, వడ్డేమాన్ దేవేందర్,ప్రవీణ్, కదిరేణి మహేష్,కందుల బాలస్వామి,గాడిపల్లి రమేష్,కందుల శేఖర్,కందుల అంజయ్య,సుంకరి నర్సింహ, తిరుమలేశ్,మత్స ్యగిరి,నవీన ్,మధు,లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే నాయకులు ప్రజల హృదయాల్లో నిలిచిపోతారు

## - సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కె నారాయణ

**గరిడేపల్లి,జనవరి 04,(ప్రజా జ్యోతి):**

ప్రజల కోసం పనిచేసే నాయకులు చనిపోయినప్పటికీ వారు ఎల్లప్పుడూ ప్రజల హృదయాల్లో జీవించే ఉంటారని సిపిఐ జాతీయ నాయకులు, జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ అన్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో దివంగత సిపిఐ నాయకులు పోటు ప్రసాద్ స్థూపాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం పాటుపడే ప్రతి నాయకుడు చరిత్రలో నిలిచిపోతారని, అటువంటి నాయకుడిని ప్రజలు ఎప్పుడూ మర్చిపోరని తెలిపారు. దేశంలో కమ్యూనిజం లేకుండా చేస్తామని మోడీ, అమిత్ షా ద్వయం బీరాలు పలుకుతున్నారని, కమ్యూనిజాన్ని అంతమొందించడం అంత సులువు కాదని ఆయన హితవు పలికారు. దేశంలోని పౌరులు అనుభవిస్తున్న అన్ని సౌకర్యాలతో పాటు బడుగు బలహీన వర్గాల సమస్యలు పరిష్కారం అయ్యాయి అంటే అందుకు కారణం కమ్యూనిస్టులే అని, వారు చేసిన పోరాట ఫలితాలతోనే పాలకులు దిగివచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ వెనుజులా దేశంపై అమెరికా చేస్తున్న దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అమెరికా దేశం నేడు ఒక ప్రపంచ నియంతగా ప్రవర్తిస్తుందని ప్రతినిత్యం ప్రపంచంలోని ఏదో ఒక దేశంతో కయ్యాలు పెట్టుకుంటూ ప్రపంచవ్యాప్తంగా అశాంతిని నెలకుతుందని ఆయన ఆరోపించారు. అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్ అనేవాడు నేడు ప్రపంచానికి కంపుగా మారాడని, ఆ దేశం అనుసరిస్తున్న విధానాలను ప్రపంచంలోని అభ్యుదయవాదులు, ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు. మొదట స్తూపాన్ని ఆవిష్కరించిన అనంతరం పోటు ప్రసాద్కు ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఆది శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిపిఐ, సిపిఎం ఖమ్మం జిల్లాల కార్యదర్శి దండి సురేష్, నున్న రాజేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ధనంజయ నాయుడు, ఎల్లావుల రాములు, ఉస్తేల నారాయణరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, ఉస్తేల సృజన, కంబాల శ్రీనివాస్, దేవారం మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, నంద్యాల రామ్ రెడ్డి, సాయిబెల్లి, పోర్టు కళావతి, పోటు చింటూ బాబు, కృష్ణ బాబు, మండల సిపిఐ కార్యదర్శి కడియాల అప్పయ్య, రంగాపురం, గానుగ పంట సర్పంచులు కట్ట కళ్యాణి, కడియాల పద్మ, పోటు పూర్ణచంద్రరావు, అమరారపు పున్నయ్య, చిల్లంచర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామంలో నూతన వీధిలైట్ల ఏర్పాటు..



**నూతనకల్.. జనవరి 04 ప్రజా జ్యోతి :**

నూతనకల్ గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ఆదివారం గ్రామంలోని ప్రధాన వీధులలో తన సొంత ఖర్చుల నుండి నూతన వీధిలైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రజలందరూ భాగస్వాములు కావడంతోపాటు గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉప్పుల వీరస్వామి యాదవ్, బండి అనిల్, కారోబార్ శంబయ్య, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చలి

## పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు

## అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**హైదరాబాద్**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజురోజుకూ ప ఎరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. దీంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గత పదేళ్లలో ఎక్కువ రోజులు తీవ్రమైన చలి కమ్ముకున్నది ఈసారి శీతాకాలంలోనే అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దాదాపు నెల రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా తక్కువగా నమోదవుతున్నాయి. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఆరేడు డిగ్రీలకు పడిపోతున్నాయి. హైదరాబాద్‌లోనూ ఈసారి చలి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఇంట్లో వెచ్చగా, బయట చలిగా ఉంటే... ఆ తర్వాత ఇంట్లో చలి వేస్తోంది, బయటికెళితే మాత్రం కాస్త ఉపశమనం అనిపిస్తోంది. శీతల గాలులు, మన ఇళ్ల గోడలే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. దీనితో ఇళ్ల కాంక్రీటు గోడలు, శ్లాబులు రాత్రంతా చల్లబడి చలి పెరుగుతోంది. ఇళ్ల గోడలు, శ్లాబ్ నుంచి రోజంతా చల్లదనం వెలువడుతోంది. దీనితో ఇంట్లో చలివేస్తోంది. పై అంతస్తు, ఆపైన ఉండే వారికి శీతలగాలుల ప్రభావంతో మరింత ఎక్కువగా చలి ఉంటోంది. మరోవైపు ఆకాశంలో మేఘాలు లేకపోవడంతో, గాలిలో తేమశాతం తక్కువగా ఉంటుండటంతో సూర్యకిరణాలు నేరుగా దూసుకొస్తున్నాయి. సూర్యాస్తమయం వరకు ఈ ప్రభావం ఉంటోంది. తర్వాత మళ్లీ బయట చలిపెరుగుతోంది. ఇళ్లలో వెచ్చగా ఉంటోంది.